జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 13 | ఆగస్టు | 2025 • పేజీలు : 6



# మా మంచి కమిషనర్... పట్టణ ప్రజలు కితాబు

- వార్డు వార్డు తిరుగుతూ పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి.



**సత్తుపల్లి, ఆగస్టు12 (ప్రజాజ్యోతి ):** ఒక అధికారి ఆఫీస్ లో కూర్చుని పనిచేయించవచ్చు, ఫోన్ ద్వారా అయినా వ్యవస్థను నడిపించవచ్చు, కానీ సత్తుపల్లి మున్సిపాలిటీ కమిషనర్ నిత్యం వార్డులలో తిరుగుతూ,సమస్య ఎక్కడ ఉంటే అక్కడే సమస్యను పూర్తి చేసిన తర్వాతే వేరే పని మొదలుపెట్టే వ్యక్తి కమిషనర్ నరసింహ. సోషల్ మీడియాలో ఆయన చేస్తున్న పనికి పట్టణ ప్రజలు మా మంచి కమిషనర్ అని కితాబు ఇస్తున్నారు. మంగళవారం పట్టణంలో వార్డులలో ఉన్న చెత్త,డ్రైనేజీ పూడికతీత, పిచ్చి మొక్కల తొలగించటం, బ్లీచింగ్ చెల్లించడం,దోమలు అభివృద్ధి చెందకుండా

మిగతా 2 లో...



# భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

## సీఎం రేవంత్ రెడ్డి

- రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు
- విద్యుత్ పున:రుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ
- ఏడు రోజులు 24 గంటలు అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- ఆకస్మిక వరదల సమయంలో ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలి కాప్టర్లను సిద్ధం చేసుకోవాలి
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- ఉధృతంగా ప్రవహించే వాగులు నీటి వనరుల సమీపంలో రాకపోకలు నిలిపి వేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలో ఎక్కడా ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు లతో కలిసి

మిగతా 2 లో...



# చదువుతోనే జీవిత విలువలు పెరుగుతాయి...

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- డాక్టర్ ఖాసీం అధునాతన వైద్య సేవలు ప్రజలకు అందించాలి.

**సత్తుపల్లి, ఆగష్టు12 (ప్రజాజ్యోతి):** చదువుతోనే జీవిత విలువలు పెరుగుతాయని,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం కాకర్లపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ కేర్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఖాసీం సత్తుపల్లి ప్రాంత ప్రజలకు ఆధునిక టెక్నాలజీతో వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని అన్నారు. మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామ నికి చెందిన షేక్ హుస్సేన్, రహిమూనిషా దంపతుల కుమారుడు డాక్టర్ ఖాసీం ఎండి జనరల్, క్రిటికల్ కేర్ ఆధ్వర్యంలో సోదరుడు మస్తాన్ పర్యవేక్షణలో నిర్వహించే లైఫ్ కేర్ హాస్పిటల్ అని, వైద్యం కోసం పట్టణాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా, కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రజలకు అందించడం, ఆర్థిక భారం కాకుండా తక్కువ ఖర్చుతో అందించాలని ప్రశంసించారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి

మిగతా 2 లో...





# జలదిగ్బంధంలో జీళ్ళచెరువు...

- అర్ధరాత్రి వరద బీభత్సం.
- పరవళ్ళు తొక్కిన చెరువులు.. చెరువుకు గండి పెట్టిన కాంగ్రెస్ నాయకులు
- రహదారులపై పారుతున్న వరద నీరు.. రాకపోకలు బంద్
- జలమయమైన ఇండ్లు..తీవ్ర ఇబ్బందులు పడిన నిరుపేదలు
- నీటి పాలైన పంటలు.. పంటలను పరిశీలించిన అగ్రికల్చర్ అధికారులు

**పాలేరు ఆర్సీ ఆగస్టు12 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో వర్షం అర్ధరాత్రి బీభత్సం సృష్టించింది. సోమవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. రాత్రి 11గంటలకు ప్రారంభమైన అతి భారీ వర్షం రాత్రి ఒంటిగంట వరకు విరామం దంచి కొట్టింది. దీంతో గ్రామంలోని ఊరచెరువు(పెద్ద చెరువు)కు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అలుగు పొంగి పోర్లుతుంది. ఎప్పుడూ లేనంతగా సోమవారం అర్ధరాత్రి కురిసిన కుండపోత వర్షానికి ఎగువ నుంచి భారీగా వరద చెరువుకు వచ్చి చేరడంతో అతి పెద్ద చెరువు అయిన ఊరు చెరువు అలుగు పొంగి పోర్లుతుంది. దీంతో గ్రామస్థులు అలుగు వద్దకు చేరుకుని తిలకిస్తున్నారు. అయితే ఈ ఏడాదిలో వారం వ్యవధిలో అలుగు పారుతుండటం ఇది రెండవ సారి కావడం గమనర్హం.

### జలదిగ్బంధంలో ఇండ్లు

జీళ్ళచెరువు గ్రామంలో అతి భారీ వర్షం కురవడంతో వరద దాటికి ఇండ్లన్ని జలమయం అయ్యాయి. ముఖ్యంగా మందుల బజార్ లో సుమారు 10ఇండ్లు నీట మునిగాయి. చెరువు నిండి వెనక్కి నేట్టడంతో మందుల బజార్ పూర్తిగా నీట మునిగాయి. దీంతో అర్ధరాత్రి నిరుపేదలు గగ్గోలుపెట్టారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, స్థానిక యువకులు నీటమునిగిన

మిగతా 2 లో...

# ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అధికంగా ఉన్న 237 పాఠశాలల్లో టీచర్ల కొరత రాకుండా చర్యలు
- యూ.డి.ఐ.ఎస్.సి పోర్టల్ లో పాఠశాల వివరాలను అప్ డేట్ చేయాలి
- పాఠశాలలో బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి
- ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోద పై విద్యా శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులకు సెలవు మంజూరు సమయంలో పాఠాలకు ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల, చదివే విద్యార్థుల పూర్తి వివరాలు ఎఫ్.ఆర్.ఎస్. లో 3 రోజులలో ఎన్ రోల్ చేయాలని అన్నారు. విద్యాశాఖలో ఉపాధ్యాయులకు జారీ చేసిన డిప్యూటేషన్ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో 1600 ప్రభుత్వ పాఠశాలల్లో 65 వేలకు పైగా విద్యార్థులు చదువుతుంటే, వీటిలో 237పాఠశాలల్లో 56వేల 300మంది విద్యార్థులు ఉన్నారని, ఈ 237 పాఠశాలల్లో ఎక్కడా టీచర్ కొరత రాకుండా చూడాలని,సాంక్షన్ పోస్ట్ లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.మండలంలో ఉన్న హెడ్ మాస్టర్ లకు ఎఫ్.ఆర్.ఎస్. లో ఉన్న సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయితే రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు.టీచర్లు,విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎఫ్.ఆర్.ఎస్. 77 శాతం ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది పని తీరు మెరుగు పర్చుకోవాలని అన్నారు. 3 నెలల సమయంలో పని తీరు రివ్యూ చేయడం జరుగుతుందని, మంచి ఫలితాలు రాని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. యూ.డి.ఐ.ఎస్.సి. పోర్టల్ లో పాఠశాల సంబంధించి వివరాలను 15 రోజుల్లో అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్ ఆపరేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మెరిట్ విద్యార్థులను పీఎంశ్రీ ఫీల్డ్ విజిట్ క్రింద స్పేస్ స్టేషన్ తీసుకొని వెళ్ళేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు.పాఠశాలల్లో ఒక రోజు బ్యాగ్ లెస్ డే గా పెట్టాలని, ఆ రోజు పిల్లలతో గ్రూప్ డిస్కషన్, డిబేట్, క్రీడలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలుమేయర్ నీరజ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**ఖమ్మం నగర సమగ్ర అభివృద్ధికి సత్వరం చర్యలు తీసుకున్నామని అందుకు అవసరమైన నిధులను మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేయించటం జరిగిందని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.ఖమ్మం నగర గాంధీ చౌక్ లో రూ 12 లక్షలతో గణేష్ టెంపుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.శంకుస్థాపన చేసిన నీరజ మాట్లాడుతూ నగరంలో నాణ్యమైన రహదారుల నిర్మాణానికి సమగ్ర చర్యలు తీసుకున్నామని తెలిపారు.గాంధీ చౌక్ లో రెండు కోట్ల పాతిక లక్షలతో చేపట్టనున్న డ్రైనేజ్,రహదారి నిర్మాణానికి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు 14న శంకుస్థాపన చేయనున్నారని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అతిథులను ఆలయ సాంప్రదాయ ప్రకారం ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఖమ్మం త్రి టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్,పూజారి భరద్వాజ ,ప్రసాద్, గెల్లా కృష్ణవేణి, పసుమర్తి శివరామ కృష్ణ, బ్రహ్మఎ రమేష్‌బాబు, కాళ్ళ శ్రీనివాసరావు కంచపర్తి రమేష్‌గొల్ల భాస్కరరావు మద్ది వెంకట వీరభద్రరావు అరవపల్లి రమేష్,నరహరి విశేష్‌రావు, పెనుగొండ ఈశ్వరరావు,పుల్లూరు రాంబాబు,కడలి పరబ్రహ్మం 36 డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు, దుర్గాప్రసాద్,కృష్ణ, ఎన్ సత్యనారాయణ,శ్రీనివాస్ ప్రసాద్,సత్య బాబు, టి బ్రహ్మం,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలి

- విద్యార్థులకు జీవన భృతి సంవత్సరం కు పదివేల రూపాయలు మంజూరు చేయాలి
- నిరుద్యోగ క్యాలెండర్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి
- ప్రగతిశీల యువజన నాయకులు భూక్య శివ డిమాండ్



**కారేపల్లి, ఆగస్టు 12, ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా నాయకులు భూక్య శివ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దరఖాస్తులు చేసుకొని కార్యాలయాల్లో కొత్త పెన్షన్స్ మంజూరు కోసం వేలాది మంది ఆర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఎదురుచూస్తున్నారని అన్నా రు. అనేకమంది భర్తలను కోల్పోయిన వితంతువులు ఏ ఆసరా లేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్స్ మంజూరు చేస్తుందని ఆశతో ఎదురు చూస్తుంటే రెండేళ్లు కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్స్ గురించి మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పెన్షన్స్ పెంచుదామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి పెన్షన్స్ దారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చక ఓటమి పొందారని వారిలాగా కాకుండా అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగ భృతి నెలకి పదివేల రూపాయలు చొప్పున తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నర్సింగ్ కళాశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు12(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశా స్వచ్ఛంద సంస్థ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వారిని సాదరంగా ఆహ్వానించి ఆమె జన్మదిన వేడుకలను కేక్ కటింగ్ చేసి జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నర్సింగ్ కాలేజ్ రిజల్ట్ 94% వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాగే రావాలని ప్రిన్సిపల్, అధ్యాపకులను అభినందించారు. నిరుపేద విద్యార్థులకు ఆషా స్వచ్ఛంద సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందని, విద్యార్థుల మంచిగా చదువుకొని స్థిరపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, తమ్మిశెట్టి గణేష్, నరుకుల్ల అప్పారావు, అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

# స్కూల్ బ్యాగ్స్, పెన్నులు నోట్ పుస్తకాలు పంపిణీ

- గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 300 మంది పేద విద్యార్థులకు సహాయం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం ఏన్కూరు మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు, గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 300 మంది నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు,నోట్ పుస్తకాలు ,పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాలు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు రమేష్‌మురళీ రెడ్డి, సతీష్,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయాలి

**కారేపల్లి, ఆగస్టు 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్. యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి జానకి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చి 19 నెలలు కావస్తున్న విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుందన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ ,స్కాలర్షిప్లు విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ రియంబర్స్మెంట్ను, స్కాలర్షిప్ లను ఎటువంటి షరతులు లేకుండా బే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలల్లో రోజుకొక ఫుడ్ పాయిజనింగ్ ఘటనలతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.హాస్టల్స్, గురుకులాలకు విద్యార్థులకు నాణ్యమైన వసతి భోజనం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విద్యా కమిషన్ పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. దీంతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వేల కోట్ల రూపాయలను ఫీజుల రూపంలో దోపిడీ చేస్తున్నారన్నారు. ఒకవైపు ప్రవేటు విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇంకోవైపు ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని






డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అజయ్, అభి మండల నాయకులు సంజయ్, లోకేష్, చందు, వేణు, ఉషశ్రీ, సంధ్య, సాయి, అఖిల్, హేమంత్, ప్రవీణ్, జస్వంత్, రాజశేఖర్, హేమంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం



**కారేపల్లి, ఆగస్టు 8, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు గేట్ కారేపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గేటు కారేపల్లి గ్రామ పరిధిలోని సింగరేణి నుంచి గేటు కారేపల్లి గ్రామం వరకు వచ్చు ప్రధాన రహదారి వెంట చెత్తాచెదారంతొలగించి శుభ్రం చేయించి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ మొక్కే జీవకోటికి ప్రాణధారమని, మొక్క లేనిది ప్రతిజీవి మనుగడ లేదని, మానవ మనుగడ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెట్టి పెంచి పోషించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈసం భద్రం, గణేష్, నంద, టెక్నికల్ అసిస్టెం ట్ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీల సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ డివిజన్లో గణపారపు ఉమా భర్త ఉపేందర్ అనారోగ్య కారణాల వలన కార్పొరేట్ వైద్యం నిమిత్తం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫార్సు మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు.దయాకర్ రెడ్డి సహకారంతో 60 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా సురేష్‌నాయక్,వెంపటి రవి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారీ,ఎర్ర. శేఖర్ రెడ్డి, కళ్లెం.శేష్ రెడ్డి, వెంపటి వెంకన్న, అప్పలనేని రాము, రమేష్, రంజిత్ నాయక్, అశోక్ రెడ్డి, కేశిరెడ్డి. సురేష్ రెడ్డి తదితరుల తదితరులు పాల్గొన్నారు. పేదల పక్షాన పోరాడేది, పార్టీలకు అతీతంగా పనిచేసేది, కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు నిరుపేదలకు ఎప్పుడూ అందుబాటులో ముందుంటుందని వారు అన్నారు.

## పాలకుర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు12(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన పాలకుర్తి నాగేశ్వరరావు ఇటీవల మృతిచెందినారు. మంగళవారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని బాధపడ్డారు. మంచి నాయకుడిని కోల్పోయామని,కాంగ్రెస్ పార్టీకి ఎంతో సహాయ సహకారాలు అందించాడని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అండగా మేము ఉంటామని,కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, నరుకుళ్ళ అప్పారావు, గ్రామస్తులు ఉన్నారు.

# తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశానుసారం ఇంటెన్సిఫైడ్ ఐఈసి ప్రోగ్రాంలో భాగంగా స్థానిక ఎస్ ఆర్ అండ్ బిజీ అన్నారు డిగ్రీ కళాశాలలో ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల విద్యార్థులు కవిత మరియు కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు మరియు వాలంటీర్లతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ పై యువకులలో, ప్రజలందరికీ అవగాహన కల్పించడం ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా హెచ్ఐవి మీద అవగాహన కలిగి ఉండి అవగాహన నివారణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ వరకు మరియు తిరిగి కళాశాల వరకు నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో హెచ్ఐవి పై అవగాహన కలిగించే స్లొగన్స్ ప్రదర్శించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డా. పి వెంకట రమణ, జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఎయిడ్స్, లేప్రోజీ, జకీరుల్లా కళాశాల ప్రిన్సిపల్ , సునంద ఐక్యూఏసీ కోఆర్డినేటర్, డా. చెంచు రత్తయ్య, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు పిచ్చయ్య, జానీ మియా,నాగేశ్వరరావు,కోటయ్య,ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి ఎన్.శ్రీనివాసరావు,పోరు సెలవం టెక్నికల్ ఎక్స్పర్ట్,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సిబ్బంది డి.సత్య కుమార్, నాగయ్య, మహమూద్ అలీ, వీరయ్య, రామక్రిష్ణ , ఎ.శంకర్ అప్పా సి ఎస్ సి సిబ్బంది,వి.శివయ్య, లింక్ వర్కర్స్ స్కీం సిబ్బంది, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదర్శ నేత సీతారాం ఏచూరి: కే నరేంద్ర




**కారేపల్లి, ఆగస్టు 12, ప్రజా జ్యోతి:** ఎంతో ఉన్నత చదువులు చదివి, కార్మిక కర్షకుల సిద్ధాంతంకై ఉన్నతంగా ఆలోచించిన ఉద్యమకారుడు సీతారాం ఏచూరి అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర కొనియాడారు.సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ మేధావి, సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, కమ్యూనిస్టు సిద్ధాంతమే భారత దేశ అభివృద్ధికి మార్గదర్శకమని నమ్మి,ఆ సిద్ధాంత అభివృద్ధికి జీవితం అంకితం చేసిన విప్లవకారుడు సీతారాం ఏచూరి 73వ జయంతి సందర్భంగా మంగళవారం సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు అధ్యక్షతన ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ కమ్యూనిస్టు అగ్రనేతల అండతో సిపిఎం పార్టీని,కమ్యూనిస్టు ఉద్యమాన్ని భారతదేశ నలుదిశల విస్తరింపజేసినాడని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయించడంలో కీలక పాత్ర పోషించారని,భారత ప్రజల గురించి నిత్యం ఆలోచించే మేధావిని కోల్పోయారని ఆ లోటు తీరదని ఆయన ఆశయ సాధన కోసం పోరాడడమే కమ్యూనిస్టులు, ప్రజాతంత్ర శక్తుల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. అందుకు ప్రజలను చైతన్యపరిచి ఆయన ఆశయ సాధనకై ముందుకు సాగాలని కె నరేంద్ర పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నా,మోహన్‌రావు,కుమార్,కృష్ణ, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయాలి

- నగర పాలక సంస్థ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో వార్డ్ ఆఫీసర్లు వ్యాపార ప్రతిష్ఠానాలను సందర్శించి ట్రేడ్ లైసెన్స్ రిన్యువల్ కార్యక్రమాన్ని చేపట్టారు. గడువు ముగిసిన ట్రేడ్ లైసెన్స్ ఉన్న వ్యాపార యజమానుల నుండి వెంటనే పునరుద్ధరణ చేయించడంతో పాటు, ట్రేడ్ లైసెన్స్ లేని షాప్ యజమానులతో కొత్త ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతోంది. నగరంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే ప్రతి వ్యాపారి చట్టబద్ధంగా ట్రేడ్ లైసెన్స్ పొందడం తప్పనిసరి అని నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు.

## డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయండి ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు12(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో ఇటీవల నిర్మిస్తున్న అంబేద్కర్ కాలనీ నుండి నర్సింగ్ కాలేజీ వరకు డ్రైనేజీ పనులను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం పరిశీలించారు. నిర్మాణ పనులు,క్వాలిటీ,క్షుణ్ణంగా పరిశీలించారు. పనులను త్వరగా చేయాలని, క్వాలిటీలో రాజీ పడవద్దు అని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సహాయపడే విధంగా ఉండాలని తెలిపారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, తోట సుజలా రాణి, నరుకుళ్ళ అప్పారావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

- స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలోని ఫంక్షన్ హాల్ నందు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క తో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసిలు,జెడ్పీటీసీలు,సర్పంచ్ లుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే భాధ్యత ప్రతి ఒక్కరికీపై ఉందని చెప్పారు.



# యస్.బి.ఐ.టి. విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక మరియు ఇన్సురెన్స్ రంగాలపై అవగాహనా సదస్సు

- విద్యతో పాటు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని యస్.బి.ఐ.టి.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో బి.యఫ్.యస్.ఐ.కన్సార్షియం మరియు టెక్నోజెన్ సంయుక్తంగా నిర్వహించిన అవగాహనా సదస్సులో బి.టెక్.చివరి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేవలం సాఫ్ట్వేర్ రంగం మాత్రమే ఉద్యోగం కాదని, బ్యాంకింగ్, ఆర్థిక మరియు ఇన్సురెన్స్ రంగాలలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు వ్యక్తిగత జీవితంలో కూడా ఆర్థిక వ్యవహారాలపై నిర్దిష్ట ప్రణాళికలను కలిగి ఉండాలని దిశానిర్దేశ్యం చేసారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా అభివృద్ధి చెందుతూ మూడవ స్థానంలో నిలిచిన భారతదేశంకు నైపుణ్యం కలిగిన విద్యార్థుల అవసరం ఉందని, అటువంటి విద్యార్థులకు తగిన శిక్షణను తాము అందిస్తామని బి.యఫ్.యస్.ఐ.ఆంధ్ర తెలంగాణా ప్రోగ్రాం డైరెక్టర్ యన్. గౌతమ్ తెలిపారు. తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్,తెలంగాణా ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు ఏర్పడిన బి.యఫ్.యస్.ఐ. కన్సార్షియం విద్యార్థులకు ఐటి మరియు ఐటి అనుబంధ సంస్థలను బ్యాంకింగ్ రంగానికి అనుసంధానిస్తూ శిక్షణలను రూపొందించిందని టెక్నోజెన్ డైరెక్టర్ అభయమురళి తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బి.యఫ్.యస్.ఐ.కన్సార్షియం ద్వారా విద్యార్థులకు ఇండస్ట్రీకి తగ్గ రీతిగా బ్యాంకింగ్,ఇన్సురెన్స్ రంగాల పై నైపుణ్యాభివృద్ధిని అందించటం జరుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. టెక్నికల్ స్కిల్స్తో పాటు మేనేజ్మెంట్ మరియు ఆర్థిక రంగాలపై అవగాహనా కలిగిఉండటం ఈ రోజులలో కనీస అర్హతలు అని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు,డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె.రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్.సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే జరిమానాలు

- నగరపాలక సంస్థ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం, రోడ్ల ఆక్రమణ, రోడ్డు పక్క చెత్త వేయడం వంటి ఉల్లంఘనలపై చర్యలు తీసుకుని జరిమానాలు విధించబడ్డాయి. మొత్తం నలుగురికి తొమ్మిది వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది.నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం

- స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం
- ఎస్ఎఫ్ఐ జెండాను కళాశాల నాయకురాలు చరణ్య ఎగురవేశారు
- భగత్ సింగ్ చేగువేరా స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి.
- నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్



**ముదిగొండ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ముదిగొండ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం గల జెండాను ఆవిష్కరించారు. 1970 డిసెంబర్ 27 నుండి 30 వరకు కేరళలోని త్రివేండ్రంలో జరిగిన సమావేశంలో ఆమోదించారు. మొదటి కేంద్ర కార్యనిర్వాహక కమిటీని స్థాపించారు. జెండా రూపకల్పనను కూడా అధికారికంగా ఎంపిక చేశారు స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్థాపించబడింది. ఒక ప్రత్యేక భావజాలం ఆధారంగా ఒక ముసాయిదా కార్యక్రమాన్ని రూపొందించారు మరియు దానిని మరింత సందర్భోచితంగా చేయడానికి 2004లో మళ్ళీ సవరించారు.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కచ్ నుండి త్రిపుర వరకు విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తూ మరియు ప్రత్యామ్నాయ దిశను చూపిస్తూ చాలా మంది సహచరులు తమ ప్రాణాలను కోల్పోయి జైలు పాలయ్యారు. ఈ పోరాటం రాబోయే రోజుల్లో కొనసాగుతుంది. ముఖ్యంగా దేశంలోని అత్యంత క్లిష్ట సమయాల్లో ఆర్ఎస్ఎస్ ఫాసిస్ట్ పాలనలో సవాలు మరింత భయంకరంగా ఉంటుందనిభవిష్యత్తులో మొత్తం దేశంలో అనేక సవాళ్లను తల ఎత్తుకుని ఎదుర్కోవడానికి ఎస్ఎఫ్ఐ ఒంటరిగా లేదు. మేము అన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య మరియు లౌకిక విద్యార్థి సంస్థలతో భుజం భుజం కలిపి పోరాడుతామని దేశంలో రాజ్యాంగం మరియు విద్యను కాపాడటంపై దృష్టి సారించి జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్నమని నేటి వినియోగదారుల మరియు విభజించబడిన సమాజంలో అందమైన భవిష్యత్తును నిర్మించాలని కలలు కన్న వీర అమరవీరుల త్యాగాలు తదుపరి తరానికి ప్రతి ధ్వనిస్తాయని వారు ఏవైనా అడ్డంకులకు అతీతంగా కలలు కనేలా ప్రేరేపిస్తాయని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు: బంక శ్రీ చరణ్ ఇరుకు సన్నీ సాయి మధు నాగరాజు సమీర్ మహేష్ శ్రావణి ఉమా నవ్య పాల్గొన్నారు.

## మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా కరివేద కనకారావు,ప్రధాన కార్యదర్శిగా బండి ముఖేష్ ఎన్నిక
- ఉపాధ్యక్షులుగా చింతలచెరువు శ్రీనివాసరావు ఎన్నిక
- ప్రభుత్వ పథకాలు ప్రైవేటు ఎలక్ట్రిషన్ లకు మంజూరు చేయాలి:రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు అంజయ్య





**బోనకల్,ఆగష్టు 12,(ప్రజాజ్యోతి):**మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో గల తేజ ఫంక్షన్ హాల్ నందు మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ ఏర్పాటు చేయడమైనది ఈ కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు అంజయ్య ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలరాజు, కార్యదర్శి అజీద్ షరీఫ్, తల్లాడ మండలం అధ్యక్షులు వెంకటేశ్వరరావు,వైరా పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ గారపాటి అశోక్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.నూతన కమిటీ ఏర్పాటు మండలంలో అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లు పాల్గొని నూతనంగ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను,ప్రధాన కార్యదర్శులు,సహాయ కార్యదర్శి, కోశాధికారి ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా కరివేద కనకారావు,ఉపాధ్యక్షులుగా చింతలచెరువు శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శిగా బండి ముఖేష్, సహాయ కార్యదర్శిగా తోటపల్లి శ్రీనివాసరావు, కోశాధికారిగా మేడిపల్లి వీరబ్రహ్మాచారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ ప్రతి ప్రైవేటు ఎలక్ట్రిషియన్ లేబర్ ఇన్సూరెన్స్ కార్డు పొందాలని,కరెంటు పనులు చేసే సమయాల్లో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని,ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రైవేటు ఎలక్ట్రిషన్ లకు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ కి ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తామని ప్రతి ఒక్క సభ్యుడికి అండగా ఉంటామని వారు తెలియజేశారు.అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామి సభ్యులు మహమ్మద్ సమీయుద్దీన్ మృతి



**సత్తుపల్లి ఆగస్టు12(ప్రజా జ్యోతి) :** పట్టణంలో స్థానిక తుమ్మూరు రామారావు వీధికి చెందిన జమాతే ఇస్లామీ సభ్యులు మహమ్మద్ సమీయుద్దీన్ మంగళవారం రోజు అనారోగ్యంతో ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. గత ఎన్నో సంవత్సరాలుగా జమాతే ఇస్లామీ హింద్ సభ్యులుగా పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జామే మస్జిద్ కమిటీ సభ్యులు గా, మదర్సా మహ్మదీయ దారుల్ ఉలూమ్ ఉర్దూ అరబిక్ మదర్సా కమిటీ సభ్యులు గా సేవలందించారు. పేద ముస్లింలకు, ఉర్దూ అరబ్బీ మదర్సాలో చదువుకుంటున్నటువంటి పేద ముస్లిం విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల కాలంలో మహమ్మద్ సమీరుద్దీన్ అనారోగ్యం పాలు కావడం హైదరాబాద్ మంగళగిరిలలో పెద్ద హాస్పిటళ్ళలో వైద్యం చేయించుకోవడం కూడా జరిగింది. హైదరాబాద్ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వెళ్లి ఇటీవల తిరిగి రావడం జరిగింది. మంగళవారం మహమ్మద్ సమీయుద్దీన్ మరణ వార్త తెలియగానే సత్తుపల్లి పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నా యి. సత్తుపల్లి పట్టణ ప్రముఖులు బంధువులు, స్నేహితులు మరియు పరిసర ప్రాంత ముస్లింలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మహమ్మద్ సమీయుద్దీన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.సత్తుపల్లి పట్టణానికి చెందిన జమాతే ఇస్లామీ నేతలు మహమ్మద్ అమీరుద్దీన్, మహ్మద్ మునవ్వర్ ఖాన్ లు మహమ్మద్ సమీయుద్దీన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ జమాతే ఇస్లామీ సభ్యులుగా మహమ్మద్ సమీయుద్దీన్ ఎన్ని సేవా కార్యక్రమా లు నిర్వహించినా అందరికంటే ముందు ఉండేవారు అని చాలా ఉత్సాహంగా పాల్గొనేవారు అని గుర్తుచేసుకున్నారు.మహమ్మద్ సమీయుద్దీన్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు .మహమ్మద్ సమీయుద్దీన్ అంత్యక్రియలు బుధవారం ఉదయం జామే మసీదు లో ఫజర్ నమాజు అనంతరం సత్తుపల్లి ఖబరస్థాన్ లో జరుపబడతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## 14న తల్లాడలో వార్-2 బెనిఫిట్ షో

- ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు కేతినేని హరీష్, గుమ్మా హరి



**తల్లాడ, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి ):** యంగ్ టైగర్ నందమూరి జూనియర్ తారక రామారావు నటించిన వార్ _2 చిత్రం ఈనెల 14వ తేదీన ఉదయం విడుదల కా నుందని, ఉదయం బెనిఫిట్ షో తల్లాడలో వేయనున్న ట్లు ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు కేతినేని హరీష్, గుమ్మా హరి తెలిపారు. మంగళవారం వారు తల్లాడలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 14 తారీకు ఉదయం బెనిఫిట్ షో వేయనున్న నేపథ్యంలో తల్లాడలోని వెంకట్రామ థి యేటర్లో ప్రద ర్శించడం జరుగుతుందని వెల్లడించారు. ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి అభిమానులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టికెట్లు కావలిసిన వారు 9959370690, 9052299593 నెంబర్లను సంప్రదించాలి వారు కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం

- పద్మశ్రీ రంగనాథన్ కి నివాళులు అర్పించిన ప్రిన్సిపల్



**బోనకల్,ఆగస్టు 12,(ప్రజాజ్యోతి):**స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ అధ్యక్షతన గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు,మొదటిగా ప్రిన్సిపాల్ నళిని శ్రీ రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు,గ్రంథాలయాలు ఎలా ఉపయోగించుకోవాలో,గ్రంథాలయాలు ఉపయోగాలను విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు, కళాశాల గ్రంథ పాలకుడు అనుమోలు మోహన్ మాట్లాడుతూ రంగనాథన్ షీయన్ లో 1892 అతి సాధారణ మధ్యతరి కుటుంబంలో జన్మించి బిఎ ఆనర్స్ తో పాటు మద్రాస్ విశ్వవిద్యాలయంలో పీజీ మ్యాస్ ను కంప్లీట్ చేసి ఇంగ్లాండ్లో లైబ్రరీ సైన్స్ చదివారని తన జీవితకాలంలో ప్రొఫెసర్ గా పని చేస్తూనే గ్రంథాలయ అభివృద్ధికి,గ్రంథా పాలకుల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి రంగనాథన్ సెప్టెంబర్ 27 1972లో మరణించారు తనసేవలను కొనియాడరు,గ్రంథాలయాల కృషి గాను భారత ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాన్ని ఇచ్చి 100 రూపాయల తపాలా బిళ్ళను కూడా ప్రచురించిందని తన యొక్క సేవలను,విశిష్టతను గురించి తెలియజేశారు,విద్యార్థులకు గ్రంథ పాలకులు మోహన్ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అంతోటి తిరుపతి రావు, ఇతర అధ్యాపకులు లక్ష్మీకాంతం,పద్మావతి, రమేష్ , రాజేందర్,ప్రియ కుమార్ రెడ్డి,మురళీకృష్ణ,ఆఫీసు సిబ్బంది యుడీసీ మదర్ సాహెబ్,జస్వంత్,అరుణ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు



**కల్లూరు ఆగస్టు 12 ప్రజా జ్యోతి :**కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బన గోపాల స్వామిని పరామర్శించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు. మంగళవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్లో ఉబ్బన గోపాలస్వామి స్వగృహానికి వెళ్లి గత ఎనిమిది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ నేడు మెరుగైన వైద్యంతో కుదుటపడి ఆరోగ్య విషయాలను జరిగిన విధానాన్ని పరామర్శలో భాగంగా పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ విజయం అందించాలని దృఢ సంకల్పంతో ఉబ్బన గోపాల స్వామి చేసిన సేవలు ఎనలేనివని ,ఆరోగ్య పరిస్థితిని కుటుంబీకుల నడుమ అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ దామల రాజు, మాజీ ఎంపీటీసీ ఉబ్బన బేబీ సరోజ, ఉబ్బన దేవదాసు, మాజీ వార్డు నెంబర్లు ఉబ్బన బాబురావు, దయ్యాల కిషోర్ దత్, అంబేద్కర్ నగర్ వాసులు ,నాయకులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక (ఏఐటీయూసీ)




**కల్లూరు ఆగస్టు 12 ప్రజా జ్యోతి:** కల్లూరు నూతన మున్సిపాలిటీ కార్మిక సంఘం ఏఐటియుసి కమిటీని మంగళవారం ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వేము రాంబాబు, అధ్యక్షులుగా ఊడలకృష్ణ, ఉపాధ్యక్షులుగా గొల్లమందల యశోద, వజేర్మియా ప్రధాన కార్యదర్శిగా, చింతపల్లి శ్రీను కార్యదర్శిగా, కోశాధికారిగా కంభంపాటి ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా సుధాకర్, ప్రవీణ్ ,అంజలి, మరియమ్మ, రాంబాబు మరో 9 మంది తోపాటు సలహాదారునిగా దామాల దయాకర్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అధ్యక్ష కార్యదర్శులు ప్రధాన కమిటీ తెలిపారు.

# పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ టౌన్ షీప్ వేలానికి ప్రభుత్వం నిర్ణయం

- సెప్టెంబర్ 6వ తారీఖు వరకు బహిరంగవేలం టెంటర్ దాఖాలుకు అవకాశం
- సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగులు టెండర్ లో పాల్గొనేందుకు ప్రత్యేక ఆసక్తి
- రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, వేలం ఫ్రీ బిడ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల మేరకు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పూర్తి అయిన, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సోమవారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ఇ భాస్కర్ రెడ్డి, ఇఇ నరేందర్ రెడ్డి, జిల్లా టిఎస్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, బిల్డర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మాణంలో ఉన్న ఎనిమిది బ్లాక్ లు తిరుగుతూ ఇళ్లను పరిశీలించారు.ఆనతరం కలెక్టర్ రాజీవ్ స్వగృహ టౌన్ షీఫ్ బహిరంగ వేలానికి సం బంధించి జిల్లా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, బిల్డర్స్ తో ఫ్రీబిడ్ ముందస్తు అవగాహన సమావే శాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలోని రాజీవ్ స్వగృహకల్ప అనేది సొంత ఇంటి కలను నెరవేర్చడానికి ఉద్దేశించి రూపొందించబడిన గృహనిర్మా ణ సముదాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ స్వగృహ మంచి సదావకాశమన్నారు. పోలేపల్లి రెవెన్యూ పరిధిలోని మున్నేరు ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలలో ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు, ఒక్కో ఫ్లోర్కు 8 ఫ్లాట్లు ఉన్నాయన్నారు. మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, ఇంటీరియల్ డెకరేషన్ పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును మొత్తంగా ప్రాజెక్టుగా అందుబాటులో ఉన్న బహిరం గ భూమిని మినహాయించి ఉన్న చోట ఉన్న విధంగానే ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయిం చినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఇఎండీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు సహా వ్యక్తులు ఎవరైన సెప్టెంబర్ 6వ తేదీ వరకు బహిరంగవేలంలో టెండర్ దాఖలు చేయవచ్చని అన్నారు. ఉద్యోగస్తులకి ఈగేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా గుర్తుచేస్తూ కలెక్టర్ అభినందించారు. త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని, తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, హైవే రోడ్డు మార్గాలు వస్తున్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా పనులు జరుగుతాయని అన్నారు. సంఘం తరపున ఉద్యోగులు ఈ సముదాయాన్ని ఫ్లాట్లుగా కొనేందుకు సిద్ధపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గేటెడ్ కమ్యూనిటీ నమూనా రూపొందించిన బ్రోచర్ ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధికారి భూక్యా శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.

# భాదితులకు భరోసాగా సఖి కేంద్రాలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మహిళల రక్షణకు మరింత చేరువుగా సఖి వన్ స్టాప్ సెంటర్లు
- అన్యాయానికి గురైనా మహిళలు తక్షణ సాయం కోసం హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలి
- ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, షీ టీమ్, భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పించాలని, అన్యాయానికి గురైన బాధితులకు అండగా భరోసా కేంద్రాలు రక్షణ కల్పిస్తాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, వన్ స్టాప్ సెంటర్, షీటీమ్,భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.భరోసా,సఖి కేంద్రాలలోని న్యాయ సలహా, మెడికల్,చిన్నారుల,కౌన్సిలింగ్ స్టేట్ మెంట్ రికార్డింగ్ చేయు గదులను, రిజిస్టర్ రికార్డ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించిన వారి వివరాలను,బాధితులకు అందించిన న్యాయ,వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని, సెంటర్ నిర్వాహణ తీరును కలెక్టర్ ఆరా తీశారు.ఇప్పటివరకు 2338 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్కు వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కి వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు సమకూర్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళల రక్షణ, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్లు దోహదపడుతున్నాయని అన్నారు.హింసకు గురైన మహిళలు,యువతులకు ఒకే చోట వైద్య, పోలీసు, న్యాయ సహాయం అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం,అవసరమైతే తాత్కాలిక వసతి కల్పించడం సఖి సెంటర్లలో చేస్తున్నామని తెలిపారు.గృహహింస, వరకట్న వేధింపులు,పని చేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు,ఆడపిల్లల అమ్మకం,అక్రమ రవాణా తదితర సమస్యలను ఎదుర్కొనే మహిళలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు.అన్యాయానికి గురైనా మహిళలకు ఏ సమస్య వచ్చినా నేరుగా హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా సఖి కేంద్రానికి హఠాత్తుగా వివిధ కారణాలచే ఇంటి నుంచి బయటకు వచ్చిన బాధిత స్త్రీల కోసం తాత్కాలిక వసతి, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి తరుపున కేసుల నమోదు, ఎఫ్ఐఆర్ చేయించడం లాంటి సేవలు బాధిత మహిళలకు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఆర్.అరుణ,కో–ఆర్డినేటర్ జి.రాజకుమారి,లీగల్ కౌన్సిలర్ ఇ.అంజని,టి.శ్రావణి,కె.సరిత,యం.సుమలత,యం.పుష్పలత,యన్.నవీన్ కుమార్,సిబ్బంది,అధికారులు తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులైన బానోతు మంగమ్మ కు 35,500, మిడిదొడ్డి రాజయ్యకు 37,500, కొంగర శ్రీశైలం కు 20,000, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 3 చెక్కులకు కలిపి రూ 93,000,మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు గారు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్,నాయకులు దయ్యాల నాగేశ్వరరావు జెట్ట కృష్ణయ్య శనిగరం ఉప్పలయ్య బాల్దే నాగేశ్వరరావు మరాఠి బీరేష్ ఎమ్మే రామకృష్ణ ఊటుకూరి ఆంజనేయులు మోటె నరసయ్య భైరోజు సంతోష్ మిడిదొడ్డి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.